జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 12-11-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 509 పేజీలు: 4 వెల: రూ.7

# హైవేపై.. హాహాకారాలు



- జడూరు జంక్షన్‌లో మినీ వ్యాన్‌ను ఢీకొట్టిన లారీ
- 18 మందికి గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమం
- అధిక వేగమే ప్రమాదానికి కారణం
- రక్తమోడుతున్న రహదారులు



శ్రీకాకుళం క్రైం, నవంబరు 11 (వార్త): జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అధిక వేగం, నిర్లక్ష్యం కారణంగా కొందరు మృత్యువాత పడుతుండగా, మరికొందరు క్షతగాత్రులవుతున్నారు. పోలీసులు ఓవర్‌స్పీడ్ వద్దని హితవు పలుకుతున్నా కొందరు డ్రైవర్లు పట్టించుకోకపోవడంతో రోజురోజుకూ హైవేలపై హాహాకారాలు మిన్నంటుతున్నాయి. మంగళవారం పోలాకి మండలం జడూరు జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది గాయాలపాలయ్యారు. వివరాల్లోకి వెళితే.. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం సిరిపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మినీ వ్యాన్‌ను కొనుగోలు చేశాడు. ఆ వాహనానికి పూజ చేయించేందుకు 19 మంది కుటుంబీకులతో కలిసి కోటబొమ్మాళి మండలంలో గల కొత్తమ్మతల్లిని దర్శించుకుని పూజలు చేశారు. అక్కడి నుంచి టెక్కలి మండలం రావివలస ఎండల మల్లికార్జున స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణమయ్యారు. జడూరు జంక్షన్‌కు చేరుకునే సమయంలో ఓ లారీ వెనుక నుంచి వస్తూ ఓవర్‌టాక్ చేస్తూ అదుపుతప్పి వీరి వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో మినీ వ్యాన్‌లో ఉన్న 18 మందికి గాయాలయ్యాయి. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. టి.సూరిబాబు, విజయ్, టి.జయద్రిశ్రీ, టి.ప్రణీత, కె.దాలినాయుడు, కె.హరిక, కలివరపు అప్పారావు, కలివరపు సంధ్య, దువ్వరపు అప్పన్న, డి.ఈశ్వరరావు, సాయి, శ్యామలరావు, లక్ష్మీకాంతమ్మ, లక్ష్మీతులసీతో పాటు మరో నలుగురు చిన్నారులు గాయపడ్డారు. క్షతగాత్రులను 108వాహనం, హైవే అంబులెన్స్‌లో నరసన్నపేట సామాజిక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నవారిని శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. పోలాకి ఎస్ఐ రంజిత్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



## చిన్నారిపై లైంగిక దాడి

**నరసన్నపేట/జలుమూరు, నవంబరు11(వార్త):** నరసన్నపేట మండలానికి చెందిన రెండో తరగతి విద్యార్థినిపై అదే గ్రామానికి చెందిన వృద్ధుడు చల్లా రామ్మూర్తి (70) లైంగిక వేధింపులకు పాల్పడినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. విషయాన్ని విద్యార్థిని ఆమె తల్లిదండ్రులకు తెలియజేయడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం నిందితుడిపై కేసు నమోదు చేసి, వృద్ధుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ దుర్గాప్రసాద్, టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావు తెలిపారు.


నోటీసు ఇచ్చినా.. తొలగించని ఆక్రమణ
* కాలువను సైతం కబ్జా చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి * రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన రైతులు * అధికారులు నోటీసు పట్టించుకోని వైనం * కొందరు రెవెన్యూ సిబ్బందితో వ్యాపారి కుమ్మక్కు

## రియల్ ఎస్టేట్ వ్యాపారికి మళ్లీ నోటీసులు

సంతబొమ్మాళి, నవంబరు 11 (వార్త): పోతునాయుడుపేటలో ప్రభుత్వ భూమి ఆక్రమించిన రియల్ ఎస్టేట్ వ్యాపారికి మరోసారి నోటీసులను ఇస్తున్నట్లు తహశీల్దార్ హేమ సుందర్ రావు మంగళవారం తెలిపారు. 'నోటీసు ఇచ్చినా.. తొలగించని ఆక్రమణ' పేరిట 'జాతీయవార్త'లో వచ్చిన కథనానికి తహశీల్దార్ స్పందించారు. నోటీసులు ఇచ్చి 15 రోజుల్లో ఆక్రమణలో తొలగించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే కేసులు పెడతామన్నారు.

# ఒంటరి మహిళలే లక్ష్యం



- పలు చైన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడిన నిందితుడు అరెస్టు
- 10 లక్షల విలువ గల 10 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ మహేశ్వరరెడ్డి

**శ్రీకాకుళం క్రైం, నవంబరు 11 (వార్త):** కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో నమోదైన చైన్ స్నాచింగ్ కేసుల్లో ఓ వ్యక్తిని పట్టుకున్నామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు. పట్టుబడిన నిందితుడు మహేశ్వర దళాయి (32)ది ఒడిశాలోని కేంద్రపడ జిల్లా తరస్ గ్రామమన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా విచారణ చేయగా కాశీబుగ్గ, కవిటి, మందస, ఇచ్ఛాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నేరం చేసినట్టు అంగీకరించాడన్నారు. సుమారు పది లక్షలు విలువల గల పది తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడు ఒంటరిగా ఉన్న మహిళలు మెడలో ఉన్న బంగారు ఆభరణాలు తెంపి నేరాలకు పాల్పడుతుంటాడని చెప్పారు. అతనిపై గతంలోనూ కేసులు ఉన్నాయని, ఓ కేసులో జైలుకు వెళ్లి వచ్చాడన్నారు. ఈ ఏడాది అక్టోబరు 14న కోసంగిపురం జంక్షన్ వద్ద ఓ మహిళ మెడలో సుమారు మూడు తులాల బంగారు పుస్తెల తాడును తెంపుకొనిపోయాడన్నారు. అలాగే ఈ ఏడాది జనవరి 9న తర్లకోట వద్ద ఓ వ్యక్తికి చెందిన ఒక తులం బ్రాసిలెట్‌ను, అక్టోబరు 9న ఓ మహిళ మెడ నుంచి తులం బంగారు చైన్‌ను, ఈనెల 8న జరడా జంక్షన్ వద్ద ఓ మహిళ మెడలో తులం బంగారు చైన్‌ను తెంపుకొని బైక్‌పై పారిపోయాడన్నారు. వ్యసనాలకు లోనై డబ్బు కోసం మహేశ్వర దళాయి చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడేవాడన్నారు. మంగళవారం కోసంగిపురం జంక్షన్ వద్ద కాశీబుగ్గ పోలీసులకు పట్టుబడ్డాడన్నారు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న కాశీబుగ్గ ఇన్‌చార్జ్‌ డీఎస్పీ డి.లక్ష్మణరావు కాశీబుగ్గ ఇన్స్పెక్టర్ పి సూర్యనారాయణ, ఎస్సై నరసింహమూర్తి, హెడ్ కానిస్టేబుల్ గవరయ్య, కానిస్టేబుల్స్ ఉషా కిరణ్, నీలకంఠ, ఐటీ కోర్ సిబ్బంది శ్రీధర్, సత్యనారాయణలను ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అభినందించారు.



## రైతులు ఉద్యమిస్తేనే వంశ'ధార'


- ఉద్యమానికి ఊతమిస్తేనే ప్రభుత్వంలో కదలిక
- నీరు లేక పెద్దచెరువుల్లా మారిన రిజర్వాయర్లు
- హరిపురంలో భారీ ర్యాలీ, నిరసన
- అంబేడ్కర్ విగ్రహానికి వినతిని అందించిన వంశధార సాగు జలాల సాధన కమిటీ

2లో

# భారీ పెట్టుబడులే లక్ష్యం

- విశాఖ సీఐఐకి 45 దేశాల ప్రతినిధులు
- ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు

**జి.సిగడాం, నవంబరు11(వార్త):** విశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడానికి, రాష్ట్రంపై చిరస్థాయి ముద్ర వేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్.ఆర్.ఐ సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా కనిగిరి నుంచి వర్చువల్‌గా పాల్గొని జి.సిగడాం మండలం సంతఉరిటిలో రూ.100 కోట్ల పెట్టుబడితో నిర్మించనున్న బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ విశాఖ సీఐఐ సదస్సుకు 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని వెల్లడించారు. అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన 8 మంది స్పీకర్‌లు ఈ సదస్సులో పాల్గొంటారని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 37 ప్లీనరీ సెషన్లు, కంట్రీ సెషన్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుందని, ఈ సమావేశాల్లో వివిధ దేశాల ప్రతినిధులు, పలు ప్రముఖ కంపెనీల సీఎక్స్‌ఓలు, ఆర్థిక నిపుణులు, కేంద్ర మంత్రులు పాల్గొని వివిధ దేశాల్లో వాణిజ్యానికి ఉన్న అవకాశాలపై చర్చిస్తారన్నారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాలకు సంబంధించి 410 ఒప్పందాలను కుదుర్చుకోనుందని, వీటి ద్వారా రాష్ట్రానికి సుమారు రూ.9.76 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నట్లు మంత్రి శ్రీనివాసరావు తెలిపారు.




## సంత ఉరిటిలో రూ.100 కోట్ల బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన

సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన జి. సిగడాం మండలం సంత ఉరిటిలోని బయోగ్యాస్ ప్రాసెసింగ్ యూనిట్ సుమారు రూ.100 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానుంది. ఈ ప్లాంట్ నిర్మాణం ద్వారా సుమారు 500 మందికి ప్రత్యక్షంగా, 1,000 మంది రైతులకు పరోక్షంగా ఉపాధి లభిస్తుందని నిర్మాణ సంస్థ ప్రతినిధి రామ్మోహన్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ మాట్లాడుతూ, ఈ ఉపాధి అవకాశాల ద్వారా యువతకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో పలాస, ఇచ్ఛాపురంలలో కూడా ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృధ్వీరాజ్ కుమార్, శ్రీకాకుళం ఆర్డీవో కే సాయి ప్రత్యూష, డీపీఓ భారతీ సౌజన్య, తహసీల్దార్ ఎం సరిత, సంత ఉరిటి సర్పంచ్ బుడారి లక్ష్మణరావు, జి. సిగడాం ఎంపీడీవో జి రామకృష్ణ రావు, పొందూరు ఎంపీడీవో ఎస్ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు నెరవేర్చాలి

**పలాస, నవంబరు 11(వార్త):** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం లో మార్పులు చేస్తూ మండలం యూనిట్ గా స్మార్ట్ కిచెన్ లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు చేస్తూ పనులు ప్రారంభించింది. ఈ ప్రతిపాదనలు విరమించి మధ్యాహ్న భోజన పథకం పక్కాగా అమలు చేసి, కార్మికులకు వేతనాలు పెంచాలని మధ్యాహ్న భోజన పథక కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు పలాస యం ఇ ఓ 2 సత్యంకి వినతిపత్రం మంగళవారం అందజేశారు. స్మార్ట్ కిచెన్ లు వల్ల కార్మికుల ఉపాధి పోతుందని తెలిపారు. మెనూ చార్జీలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి, పి భూదేవి, బి శశిరేఖ, వై మణమ్మ, కె మహాలక్ష్మి, వసంత,గౌరమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు స్థల పరిశీలన



**మందస, నవంబరు 11(వార్త):** రాష్ట్రస్థాయి బాల బాలికల టెన్నికాయట్ పోటీలు నిర్వహణకు జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాల ఆటస్థలం పరిశీలన నిమిత్తం జిల్లా పీఈటి సంఘం అధ్యక్షుడు పి.తవిటయ్య మందస మండలానికి వచ్చారు. అన్ని పరిస్థితులు పరిశీలించి సంతృప్తి చెంది, మందస మండలంలోని సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నిటికీ ఆమోదయోగ్యంగా ఉన్నదని తెలిపారు. ఇందుకు అనుగుణంగా నవంబర్ 20, 21వ తేదీలలో రాష్ట్రస్థాయి పోటీలకు జడ్పిహెచ్ఎస్ సొండిపూడి వేదికగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గల 26జిల్లాల నుండి జిల్లాకు ఒక టీం తరపున రెండు రోజులు సొండిపూడిలో క్రీడాకారులు పాల్గొంటారని, వారికి సరైన వసతి, భోజన సౌకర్యాలు నిమిత్తం గ్రామస్థాయిలో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ పెద్దలు, ఎస్ఎంసి చైర్పర్సన్ లతో మాట్లాడి సన్నద్ధమవ్వాల్సిందిగా ప్రధానోపాధ్యాయుడు, సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సొండిపూడి చుట్టుపక్కల గ్రామాలే కాకుండా మందస మండల స్థాయిలో గల ఆసక్తిగల వారందరూ వచ్చి ఈ పోటీలను తిలకించి విజయవంతం చేయాలని కోరారు. ఆయనతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సందర్ సాల్మన్, నగిరి కరుణాకర్, వై.తులసీదాస్, ఎస్.విజయ్, కె.వెంకటరమణ ఉన్నారు.

## జనసేన బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి



**మందస, నవంబరు 11(వార్త):** జనసేన పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కుప్పాయి గోపాలరావు పిలుపునిచ్చారు. మందస మండలంలోని పొత్తంగి పంచాయితీలో గల మూడు పోలింగ్ బూత్ లలో గల జనసేన నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గోపాలరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతం, స్థానిక సమస్యలు, స్థానిక సంస్థల ఎన్నికలు, కూటమి పార్టీల నాయకులతో ఉన్న సత్సంబంధాలు, కూటమి పార్టీ చేపట్టిన సంక్షేమ ఫలాలు ప్రజలకి తెలిసి ప్రజల్లోకి అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సమావేశంలో మండల అధ్యక్షుడు కుప్పాయి గోపాలరావుతో పాటు మండల ఉపాధ్యక్షుడు పందిరి నీలయ్య, మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి వాసు, మందస పట్టణ జనసేన నాయకుడు దున్న హరికృష్ణ, స్థానిక జనసేన నాయకులు దల్లి లోకనాథం, మనోజ్ చౌదరి, రమణ, చిరంజీవి, ఇతర జన సైనికులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**మందస, నవంబరు 11(వార్త):** ఏపీటీఎఫ్ మందస శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఎనలేని సేవలు అందిస్తున్నామని, వాటిని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీటీఎఫ్ నాయకులు తెలిపారు. ఏపీటీఎఫ్ మందస మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.కిరణ్ కుమార్, కె.సుందర రావు ఆధ్వర్యంలో ఏపీటీఎఫ్ మందస శాఖ ఐటీ విభాగం సభ్యులైన జి.భీమారావు, డి.చంద్రశేఖర్, కె.జగదీశ్వరరావు, సుశాంత్ కుమార్ రౌలో, బి.మురళీమోహన్ సహకారంతో ప్రతీ ఏటా 200 మందికి పైగా ఉపాధ్యాయులు ఇన్కమ్ టాక్స్, ఈఫైలింగ్ మండలంలోని లొహరిబంద, బహడపల్లి, కొత్తపల్లి, సొండిపూడి, బిఎస్ పురం, సిరిపురం, కృష్ణాపురం, మందస, జిఆర్ పురం ఉన్నత పాఠశాలలు, పట్టులోగాం, చీపి, బుడంబో ఆశ్రమ పాఠశాలలు, ఎంఈఓ మందస పరిధి ఉపాధ్యాయ మిత్రుల టీడీఎస్ రిటర్న్స్ ని పూర్తి ఉచితంగా ఫైల్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు మందస మండలంలోని 15మంది వరకు రిటైర్డ్, డెత్ బెనిఫిట్స్ ఫైల్స్ పూర్తి ఉచితంగా తయారుచేసి లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమాల్లో భాగంగా ఇటీవల కాలంలో స్వర్గస్తులైన మందస ఒడియా ప్రాథమిక పాఠశాల సీపీఎస్ ఉపాధ్యాయిని మజ్జి మాలతి ఫైల్ ని తయారు చేసి, వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమం లో అందుబాటులో ఉన్న ఏపీటీఎఫ్ సభ్యులు జి.జానకమ్మ, ఎం.లక్ష్మణరావు, ఎం.చిత్రసేను, ఎ.అప్పారావు, ఎం.దామోదరం, జి.సూర్యనారాయణ, జి.చిన్నికృష్ణ, బి.రమేష్ తదితరులు ఉన్నారు.

## అభయాంజనేయస్వామి విగ్రహావిష్కరణ

**పలాస, నవంబరు 11(వార్త):** పలాస ఉదయపుర గోడకల వీధిలో "శ్రీ అభయాంజనేయ స్వామి" విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో పలాస శాసన సభ్యులు గౌతు శిరీష చేతుల మీదుగా మంగళవారం మంగళ వాయిద్యాల నడుమ వేద పండితుల సాక్షిగా వేదమంత్రోత్రాల మధ్య అంగరంగ వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా గణపతి పూజ, ముఖ్య కార్యక్రమంగా అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులు స్వామి దర్శన తరువాత తమ జీవితాల్లో విజయాన్ని, అభయాన్ని కోరుకుంటారు. ఈ మహోత్సవాల్లో పాల్గొనడం ద్వారా భక్తులు అనుభూతిని పొందే అవకాశం ఉంది. భక్తులు శక్తి మేరకు పసుపు, కుంకుమపుష్పాలు, అక్షతలు, పళ్ళుదీపం, అగరబత్తి, ధూపంనైవేద్యం: మీ ఇంట్లో లభ్యమయ్యే మధురాలు లేదా పండ్లుకర్పూరం, తాంబూలం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమం లో ఏపీటిపిసి చైర్మన్ వజ్జ బాబురావు,పలాస ముఖ్య నాయకులు లోడగల కామేష్, గురిటి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఉద్యమిస్తేనే వంశ'ధార'

**-ఉద్యమానికి ఊతమిస్తేనే ప్రభుత్వంలో కదలిక**

**-నీరు లేక పెద్దచెరువుల్లా మారిన రిజర్వాయర్లు**

**-హరిపురంలో భారీ ర్యాలీ, నిరసన**

**-అంబేడ్కర్ విగ్రహానికి వినతిని అందించిన వంశధార సాగు జలాల సాధన కమిటీ**



**మందస, నవంబరు 11(వార్త):** వంశధార సాగునీరు బొడ్డపాడు వద్ద గల వేపాడు చెరువు మీదుగా ఇచ్చాపురం వరకు పొడిగించాలని అనేకసార్లు కోరిన అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతుల గోడు పట్టించుకోవడం లేదని, దీంతోనే రైతులు హరిపురంలోని రట్టి రోడ్డు నుండి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి మెమోరాండాన్నివంశధార సాగు జలాల సాధన కమిటి నాయకులు, రైతులు అందించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వతంత్ర వచ్చిందని చెప్పుకుంటూ 78సంవత్సరాలు గతించిపోయినా, నేటికీ 50 శాతం భూములు వర్షాధారం పైనే ఆధారపడి రైతులు వ్యవసాయం చేసున్నారన్నారు. దశాబ్దాలుగా ఈ తంతు జరుగుతుందని, ఇది మన తల రాత అనుకొని రైతులు నిరాశ చెందడమేనా? లేకా అధిగమించడానికి మనం కలిసికట్టుగా ముందుకు అడుగేయలేమా? అన్నారు. రైతులు ఒక్కసారి ఆలోచించాలని, ఋతుపవనాలు కరుణిస్తే పంట.. లేకుంటే కడుపు మంట.. అప్పులు తంట, చివరికి పురుగు మందు మన వెంట.. ఇది మన రైతుల పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రధాన జీవనదులయిన నాగావళి, వంశధార నదుల నీరు శ్రీకాకుళం మొదలుకొని ఇచ్చాపురం వరకూ తాగునీరు వెళ్లలేదా? చేయాలనే సంకల్పమే ప్రభుత్వాలకు ఉంటే.. సాధించుకోవాలనే పట్టుదల రైతులకూ ఉంటే సాధ్యం కానిది ఏమీ ఉండదన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు అభివృద్ధి పేరుతో నేషనల్ హైవే 6లైన్లు, ఉద్దానంలో కార్గో ఎయిర్ పోర్టు పనులను శరవేగంగా ముందుకు తీసుకు వెళ్తున్నారని, శ్రీకాకుళం జిల్లా ప్రజలకు సాగునీటిని అందించే కార్యక్రమాలు 1962సంవత్సరం నుండి నేటి వరకూ పత్రికా ప్రకటనలకే పరిమితమయ్యాయన్నారు. ఎన్నికలు ముందు అయ్యా మల్లన్న.. ఎన్నికలు అయ్యాక పోరా మల్లన్న అన్న ట్టుగా.. ఉందన్నారు. నేటికీ పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాలలో 80%వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న రైతులకు వంశధార నీటిని సాగుకు అందిస్తే.. మన బతుకులు నిలబడడమే కాకుండా దేశాభివృద్ధికి దోహదపడతాయన్నారు. అందరికీ తెలిసిన ఒక సంఘటనను ఇప్పుడు ప్రస్తావించుకోవడం అవసరమని భావిస్తే.. గతంలో కరోనా వ్యాధి వచ్చినపుడు చిన్న, పెద్ద కంపెనీలు మూతపడి ప్రజలు రోడ్డున పడినపుడు, రైతాంగం మాత్రమే ప్రజలకు పని కల్పించి ఆర్థికంగా అదుకున్న వాస్తవం మనందరికీ తెలిసిందేనని, ఈ విషయం ప్రభుత్వాలకు తెలియదా? అని ప్రశ్నించారు. వ్యవసాయం పట్ల రైతులు విసుగుచెంది భూములను స్వచ్ఛందంగా వదులుకునే ప్రమాదం పొంచి ఉందిని, అప్పుడు కార్పొరేటర్లకి భూములను అప్పగించి వాళ్ళ వద్దకు మనలను కూలీలుగా పంపుడానికి ఇది ఒక ఎత్తుగడమాత్రమేనని అనిపిస్తోందని ఆరోపించారు. రైతుల పట్ల అభిమానంతో ఒడిశా ప్రభుత్వం 2018-19 మధ్య కాలంలో గంగాధర మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తివేసి, హిరాకుడ్ డామ్ నుండి 2వేలకోట్ల రూపాయల ఖర్చుతో 3వేల కిలోమీటర్ల పొడవున పైపు లైను ద్వారా 129గ్రామాలకు, 35వేల ఎకరాలకు సాగునీటిని అందించారన్నారు. ఈ పనికి రైలు క్రాసింగులు, 52రోడ్డు క్రాసింగ్లు, 28చిన్ననదులు, కాలువలు, 4పెద్ద నదులను దాటించి చేయగలిగారని, ఆ ప్రభుత్వానికి రైతులు పట్ల అంకితభావం, చిత్తశుద్ధి, దీక్ష పట్టుదల, అభిమానం ఉందని, వంశధార నదీ ప్రవాహం నుండి ఇచ్చాపురం వరకూ సుమారుగా 200కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుందని, వంశధార ఎక్కడా... ఇచ్చాపురం ఎక్కడా.. అని కొంతమంది నాయకులు దురుద్దేశపూరిత వ్యర్థ ప్రసంగాలను చేస్తూ.. కుంటి సాకులు చెపుతూ.. మనకు నీరు రాకుండా చేయడానికి కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి కుటిల రాజకీయాలు మనకు బువ్వపెట్టవన్నారు. మనం ఓట్లేస్తేనే వాళ్ళు నాయకులు అవుతారన్న వాస్తవాన్ని రైతులంతా గ్రహించాలని పిలుపునిచ్చారు. రైతులకు కావాల్సిన సాగునీటి సమస్యపై కదలి రావాలని, కృషి, పట్టుదల ఉంటే మనుషులు సాధించుకోనిది ఏదీలేదన్నారు. అడగకుంటే అమ్మయినా బువ్వ పెట్టదనే సామెతలా నాయకులు అసెంబ్లీలో, పార్లమెంటులో గొంతు వినిపించి, డిమాండ్లకు పరిష్కారం సాధించి పెట్టాలంటే.. ఐక్యత, పోరాటం వారికి తోడ్పాటు కావాలన్నారు. మనలను చూపించి నాయకులు సాధిస్తారని, దీనికి ఉదాహరణకు కళింగదళ్, డబారుసింగి, దామోదరసాగరం లాంటి పెద్ద చెరువుల మాదిరి రిజర్వాయర్ల సాధన మన కళ్ళ ముందరే ఉన్నాయన్నారు. రైతులేనిదే మెతుకు లేదని, మెతుకు లేనిదే దేశ ప్రజలకు బతుకు లేదన్నారు. బొడ్డపాడు వద్ద వేపాడు చెరువు, దామోదరసాగరం, సంకుజోడు, సునాముదిలను కలుపుతూ ఇచ్చాపురం వరకూ వంశధార నీటితో సాగునీటి సౌకర్యాన్ని పొడిగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వంశధార సాగునీరు సాధన కమిటీ అధ్యక్షుడు మార్పు మన్మధరావు, ఉపాధ్యక్షుడు ధర్మార్పు వెంకట్రావు, నల్ల హడ్డీ, హేమారావు చౌదరి, డాక్టర్ మట్ట ఖగేశ్వరరావు, దాసరి శ్రీరాములు, తామాడ త్రిలోచనారావు, పుచ్చ దుర్యోధన, పులారి దుర్యోధన, ధర్మారావు, వై.నాగేశ్వరావు, శిస్టు బాబూజీ, పుల్లట భాస్కరరావు, అంపోలు త్రినాధరావు, బైరిశెట్టి గున్నయ్య, ఆనల భాస్కరరావు, కోత ధర్మారావు, మిస్క కృష్ణయ్య, కొమర వాసు, గుంటు లోకనాథం, కొవ్వూరు దశరధి, కమిటీ సభ్యులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,



## కాశీబుగ్గ ఘటనలో బాధితులకు వైసీపీ ఆర్థికసాయం

**-రూ.2లక్షల వంతున అందజేసిన నాయకులు**

**మందస, నవంబరు 11(వార్త):** కాశీబుగ్గలోని చిన్నతిరుపతి దైవక్షేత్రంలో ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటనలో మందస మండలానికి చెందిన ఇద్దరు మహిళలు మరణించారు. తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన 9మందికి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన వంతు సహాయంగా ఒక్కొక్కరికీ 2లక్షల రూపాయలు సాయం ప్రకటించారు. బోర బృందావతి, దువ్వ రాజేశ్వరి మృతికి సంతాపం ప్రకటించి, వారి కుటుంబాన్ని పరామర్శించి, రూ.2లక్షల చెక్కు వైకాపా నాయకులు అందజేశారు. కాశీబుగ్గ లోని చిన్న తిరుపతి దైవక్షేత్రంలో ఇటీవల జరిగిన ఈ సహాయార్థాన్ని వారి కుటుంబ సభ్యులకు శ్రీకాకుళం జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పలాస వైసీపీ అబ్జర్వర్, మాజీ కళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు, తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్, కళింగ వైశ్య కార్పొరేషన్ మాజీ చైర్మన్ అందవరపు సూరిబాబు, పలాస నియోజకవర్గం, మందస మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉన్నతాధికారులతో విచారణ చేపట్టాలి



**జి.సిగడాం, నవంబరు 11(వార్త):** పంచాయతీ జమా, ఖర్చుల సంబంధించిన విచారణ గామస్తుల సమక్షంలో చేపట్టాలని పిర్యాది దారులు కోరారు. ఇటీవల గ్రామానికి చెందిన గార శివ ప్రసాద్, డోల భాను, డొల వెంకటేష్ తదితరులు పెంట గ్రామ పంచాయితీలో నిదులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపిస్తూ పీజీఆర్ఎస్ వేసి పిర్యాదుతో డీపీవో ఆదేశాలు మేరకు మంగళవారం పెంట గ్రామ సచివాలయంలో డీఎల్ పీఓవో గోపిబాల విచారణ చేపట్టారు. పిర్యాదు దారులు శివకుమార్ ఆన్లైన్లో పొందు పరిచిన పంచాయితీ లావాదేవిలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరగా అందుకు డీఎల్పీవో పంచాయితీ రికార్డుల మేరకు మాత్రమే విచారణ చేపట్టడం జరుగుతుందని, ఆన్లైన్లో ఉన్న వివరాలు పరిగణలోకి తీసుకోవటం అవ్వదని సమాదానం ఇచ్చారు. అప్లైన్ అయిన పంచాయితీ రికార్డుల ప్రకారం విచారణ చేపడితే న్యాయం జరగదిని అందుకు పై శాఖలకు పిర్యాదు చేసి సమస్యల పరిష్కారం అయ్యేవరకు అగబోమని అన్నారు. సమాచారం ఇవ్వకుండా గ్రామ సభలు గుట్టుచప్పుడుగా నిర్వహించి, వారి ఇష్టం వచ్చినట్లు రికార్డులలో జమా ఖర్చులు పొందుపరుచుకుంటున్నారని వారు డీఎల్ పీఓ దృష్టికి తీసుకువెళ్లారు. విచారణ జరిపి తదుపరి నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతాన్నారు. అనంతరం పంచాయితీకి సంబందించిన పలు రికార్డులన డీఎల్పీవో తన వెంట తీసుక వెళ్లారు. ఈయన వెంట సర్పంచ్ పున్నాన సోనియా, పంచాయితీ కార్యదర్శి ఏ దుర్గారావు తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

**జలుమూరు, నవంబరు 11(వార్త):** పర్లాం మాకివలస గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టమని,డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఏర్పాటుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్ర నాయుడు, పిఏసిఎస్ చైర్మన్లు దుంగ స్వామిబాబు, వెలమల చంద్రభూషణ్, సర్పంచ్లు పంచిరెడ్డి రామచంద్రరావు, గుజ్జల వెంకట్రావు, కింజరాపు సత్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వ్యాపారంలో నమ్మకమే పెట్టుబడి : శిరీష



**పలాస, నవంబరు 11(వార్త):** ఏ వ్యాపారకైనా నమ్మకమే పెట్టుబడిని, అలాంటి సూత్రాన్ని నమ్మితే వ్యాపారంలో విజయం సాధిస్తారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మంగళవారం ఆమె పలాస కాశీబుగ్గ మున్సి పాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన "నవ్య ఫ్లెక్సీ జోన్"ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారంలో నమ్మకాన్ని పెంపొందించ డం, పథకం పెట్టుబడిగా పెట్టడంలాగా, వ్యాపార విజయానికి కీలకమని చెప్పారు. నమ్మకంతోనే సరైన విధానాలు, సంబంధాలు, ప్రగతిలో వృద్ధి ఫలితాలు వస్తాయన్నారు. "వ్యాపారంలో నమ్మకమే పెట్టుబడి" అన్న మాట అంటే, ధనంతో చేసిన పెట్టుబడిలా నమ్మకం కూడా వ్యాపారంలో ప్రధానమైన మూలధనమని చెప్పారు. ఇది వ్యవహారం, అభివృద్ధి, మరియు విజయానికి అత్యంత అవసరమైనదని వెల్లడించారు.నమ్మకాన్ని పెంచడంలో సార్వత్రిక నాణ్యత, చక్కటి సేవ, మరియు నైతిక వ్యవహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, సంస్థ యజమాని జానకిరావు, టిడిపి ముఖ్య నేతలు పీరుకట్ల విఠల్, కుత్తుమ లక్ష్మణ్, బొడ్డపాడు తులసి, లోడగల కామేష్, టిడిపి కార్యకర్తలు, షాప్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమ ర్యాలీ విజయవంతం చేయండి



**పలాస, నవంబరు 11(వార్త):** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం పలాసలో నిర్వహించునున్న ప్రజా చైతన్య ర్యాలీలో వైఎస్ఆర్సిపి క్యాడర్తోపాటు అభిమానులు, రాజకీ యాలక తీతంగా ప్రజా సంఘాలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధి కార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు కోరారు. మంగళవారం ఆయన పలాసలో ప్రగతిభవన్ వద్ద మాట్లాడుతూ ర్యాలీ బుధవారం కాశీబుగ్గలోని వైయస్సార్ స్క్వేర్ వద్ద ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, వైఎస్ఆర్సిపి డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు, వైఎస్ఆర్సిపి జిల్లా నేతలు హాజరవుతున్నారన్నారు.

## విద్యార్థులకు పాడి పంటలపై అవగాహన

**ఇచ్ఛాపురం, నవంబరు 11(వార్త):** ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ ప్రత్యేక శిబిరం తెలుకుంచిలో మంగళవారం నిర్వహించారు. వ్యవసాయ అధికారి అజయ్కుమార్ పాడి పంటల ప్రాముఖ్యత, సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూనివర్సిటీ సమన్వయకర్త వనజ, పాండవ సంతోషకుమార్, ఎంపీటీసీ మెరుగు సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఇచ్ఛాపురం చేరుకున్న రాఘవనంద మహారాజ్ పాదయాత్ర



**ఇచ్ఛాపురం, నవంబరు 11(వార్త):** ఉత్త రాఖండ్ రాష్ట్రంలో గంగోత్రి జన్మస్థలం నుంచి పరమ పూజ్య తపస్వి బాబాజీ కళ్యాణదాస్ మహారాజ్ జి గురువు ఆధ్వర్యంలో ఉన్న (కళ్యాణ శివ ఆశ్రమం, అమర్ కంట ప్రాంతంలో ఉన్న ఆశ్రమం) శిష్యులు అయి నటువంటి రాఘవేంద్ర పరమ పూజ్యులైన రాఘవ నంద మహారాజ్ పాదయాత్ర ఇచ్ఛాపురం చేరుకుంది. గంగోత్రి నుంచి రామేశ్వరం వరకు చేపడుతున్న పాద యాత్ర చేరుకుంది. సుమారు ఐదు నెలల నుంచి పాదయాత్ర చేస్తూ మార్గం మధ్యం లో ఇచ్ఛాపురం చేరుకున్నారు. విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆయన ను ఘనంగా స్వాగతం పలికారు .

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై నేడు వైసీపీ భారీ నిరసన

**-జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు**

**-విజయవంతం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్ పిలుపు**

**పోలాకి, నవంబరు 11(వార్త):** ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలనే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమం మరింత ఉధృతమవుతోంది. ఈ నేపథ్యంలో రేపు మంగళవారం (నవంబర్ 12) శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో భారీ నిరసన ర్యాలీలు, ధర్నాలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పేదలకు అన్యాయం చేసే చంద్రబాబు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పేద విద్యార్థులు కూడా డాక్టర్లు కావాలనే లక్ష్యంతో స్థాపించిన వైద్య కళాశాలలను ప్రైవేటు చేయాలన్న కుట్రను ప్రజలు ఖండించాలి" అని అన్నారు. ధర్మాన కృష్ణదాస్ తెలిపారు ఇప్పటికే కోటి సంతకాల సేకరణ ద్వారా ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేశామని, ఇప్పుడు రేపటి ర్యాలీ ద్వారా ప్రజల గొంతును మరింత బలంగా వినిపించాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేయడానికి జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళ, యువత, బీసీ, ఎస్సీ, రైతు, సోషల్ మీడియా విభాగాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. "పేదల విద్యా హక్కు, వైద్య హక్కును కాపాడుకోవడమే ఈ చారిత్రక పోరాటం లక్ష్యం. ప్రతి ఒక్కరు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలి" అని ధర్మాన కృష్ణదాస్ ప్రజలను కోరారు.



## రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి



**పలాస, నవంబరు 11(వార్త):** రక్తదానం చేయండి ప్రాణదాతలగా మారలని, అప్పుడే మీరు దైవ స్వరూపంగా మారుతారని టెక్కలి బ్లడ్ బ్యాంక్ నోడల్ అధికారి డాక్టర్ సునీత అన్నారు. మంగళవారం పలాస శ్రీ సాయి శిరీష డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరంను ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో టెక్కలి బెడ్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం చేయడానికి 18 నుండి 65 ఏళ్ల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతుల వారు అర్హులని, రక్తదానం చేయడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతూ, గుండెపోటు, స్ట్రోక్ వంటి సమస్యలను తగ్గించే అవకాశం ఉంటుందని చెప్పారు. మన శరీరం లభించిన రక్తాన్ని తిరిగి ఉత్పత్తి చేస్తుందని, అందుకే రక్తదానంతో బలహీనత కలగదని, అనారోగ్య పరిస్థితులు, కొంతకాలం గడవని సర్జరీలు, గర్భధారణ, మధుమేహం వంటి నిర్దిష్ట కారణాల వలన కొంతకాలం రక్తదానం చేయరాదని తెలిపారు. ప్రతి రక్తపు బొట్టు ఎవరికో ప్రాణదాత అవుతుందని, అర్థం చేసుకొని రక్తదానం చేయడం ద్వారా మీరు సొంతంగా ఆరోగ్య ప్రయోజనాలను పొందుతారని చెప్పారు. 35 మంది విద్యార్థులు రక్తదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బమ్మిడి చంద్రశేఖర్ రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మేఘారావు, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీను, ఎ.ఒ శ్రీను, అధ్యాపకబృందం పాల్గొన్నారు.

## ఘనంగా జై భీమ్ యువజన సంఘం 31వ వార్షికోత్సవం



**పలాస, నవంబరు 11(వార్త):** దేశానికె ఆదర్శమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస మండలం బొడ్డపాడు గ్రామం లో " జై భీమ్ యువజన సంఘం" 31 వ వార్షికోత్సవంలో పాల్గొని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా "జెమ్స్ హాస్పిటల్ వైద్య బృందం సౌజన్యంతో" ఉచిత క్యాన్సర్ వ్యాధుల నిర్ధారణ వైద్య శిబిరంను ప్రారంభించిన పలాస శాసనసభ్యులు గౌతు శిరీష. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ యువజన సంఘాలు, జై భీమ్ నినాదంతో ఆలోచనా ఘటనలను గాఢంగా పెంపొందిస్తూ దేశ సేవ మరియు సామాజిక బాధ్యతకు అంకితం కావచ్చునని అన్నారు అన్నారు. ఒక సాధారణ దృష్టిలో, ఈ సంఘాలు నిరాశ, వివక్షను ఎదుర్కొని యువలోక నాయకత్వం, దేశాభిమానాన్ని పండించి, సంఘానికి ఆదర్శంగా నిలవడానికి కృషి చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో బొడ్డపాడు గ్రామ పెద్దలు కిక్కర ఢిల్లీ రావు, నియోజకవర్గ నాయకులు విఠల్, మండల అధ్యక్షులు కుత్తం లక్ష్మణ్, మండల కార్యదర్శి సంతోష్, లోడకల కామేష్, సప్ప నవీన్, వంకాల కుర్మరావు, పోతనపల్లి గణపతి, బొడ్డు జస్వంత్,గర్తన్ తులసీరామ్, ఈశ్వరరావు, పత్రి తాతయ్య, పత్రి శాంతి, ప్రసాద్, గ్రామ సంఘ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## తొక్కిసలాట మృతులకు వైసీపీ ఆర్థికసాయం



**పలాస, నవంబరు 11(వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ %ద% వజ్రపుకొత్తూరు మండలంకు చెందిన పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో కీ,శే డొక్కర అమ్ముడమ్మ, వజ్రపుకొత్తూరు మండలం దుక్కవాణిపేట గ్రామంలో కీ,శే. మురిపింటి లీలమ్మల మృతికి సంతాపం ప్రకటించి వారి కుటుంబాన్ని పరామర్శించి 2 లక్షల రూపాయల చెక్కులను వైసీపీ నాయకులు మంగళవారం అందజేశారు. కాశీబుగ్గ లోని చిన్న తిరుపతి దైవక్షేత్రంలో ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతిచెందిన (9 మందికి) వారికి మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తన వంతు సహాయంగా (ఒక్కొక్కరికీ 2లక్షల రూపాయలు) ప్రకటించారు. ఈ సహాయార్థాన్ని వారి కుటుంబ సభ్యులకు శ్రీకాకుళం జిల్లా వైసీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, మాజీ కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ, వజ్రపుకొత్తూరు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శం జై భీమ్



**ఇచ్ఛాపురం, నవంబరు 11(వార్త):** ఇచ్ఛాపురం యువసూర్య ఛారిటబుల్ ట్రస్టు మాసోత్సవాల సందర్భంగా ఉమెన్స్ కాలేజ్‌లో విద్యార్థులు-క్రమశిక్షణ, కిశోర బాలికలపై అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ నవ్యశ్రీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పీవో రాజేశ్వరి మాట్లాడుతూ మైనర్ బాలికలు నేటి సమాజంలో ఎలా ఎదుర్కోవాలీ అనే అంశంపై మాట్లాడారు. ట్రస్టు చైర్మన్ న్యాయవాది రాంబాబు మాట్లాడుతూ విజయానికి పునాది వేసేది క్రమశిక్షణ మాత్రమే, అలాగే ప్రతీ విద్యార్థి తమ తల్లి తండ్రుల కష్టాలను అర్థం చేసుకొని బాగా చదువుకుంటూ ఉత్తమ విద్యార్థిగా పేరు తెచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు న్యాయవాది ప్రేమలత పట్నాయక్, చిన్ని బైరి, కె.ధర్మరాజు, లెక్చరర్ సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించండి



**జలుమూరు, నవంబరు 11(వార్త):** పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని ఎంఈఓ లు బమ్మిడి మాధవరావు, వరప్రసాదరావు సూచించారు. మంగళవారం జలుమూరు మండలం చల్లవానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో సమీక్ష నిర్వహించారు. వారు మాట్లాడుతూ పరీక్షల ముందు చదవడం కాకుండా ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి సారించాలని, అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. హెచ్‌ఎం నిర్మల దేవి పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ..

## డొంకూరు బాలికలకు బంగారు పతకాలు



**ఇచ్ఛాపురం, నవంబరు 11(వార్త):** రాష్ట్ర స్థాయి బంగారు పతకాలు సాధించిన డొంకూరు బాలికలు ను ప్రధానోపాధ్యాయులు జి.హేమ కుమారి ఆధ్వర్యం లో అభినందించారు .ఇటీవల రాష్ట్రస్థాయి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడప జిల్లా బద్వేల్ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీలు బద్వేల్ వేదికగా 7 నుండి 9 వరకు జరిగాయి. కబడ్డీ పోటీల్లో శ్రీకాకుళం జిల్లా జట్టు ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.


వీరిలో పాఠశాల విద్యార్థులు . జె. అను, ఎస్ హేమలత జిల్లా జట్టు తరఫున ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించారు వీరికి పాఠశాల ఉపాధ్యాయులు. సిహెచ్ వెంకటరమణ, వై .కమలాకర్, ఎల్ గోవిందరావు, శ్రీహరి,శంకర్ రెడ్డి, ఎస్ సువర్ణ, పి,పద్మావతి గ్రామస్తులు విద్యాని విద్యార్థులు అభినందించారు.

## శాంతినికేతన్‌లో జాతీయ విద్యా దినోత్సవం



**ఇచ్ఛాపురం, నవంబరు 11(వార్త):** శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ డి. కృష్ణమూర్తి రెడ్డి అధ్యక్షత వహించారు. భారత తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కే.సి. పూరి ఉపాధ్యాయులు సురేఖ పట్నాయక్, శంకర్, పద్మజ, శ్రీధర్, శాంతి, రాజ్యలక్ష్మి, జయలక్ష్మి, రవి, మీనా, స్నేహ, పార్వతి, సరోజినీ, ప్రమీల, కీర్తి ఇంటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ ప్రియా సెక్రటరీ డి. హర్ష వర్ధన్ రెడ్డి వైస్ ఎస్ పి ఎల్స్ జిహారిక, యువశ్రీ పాల్గొన్నారు.

## పాముకాటుతో యాతపేట వాసి మృతి



**జలుమూరు, నవంబరు 11(వార్త):** పర్లాం పంచాయతీ యాతపేట గ్రామానికి చెందిన వాడ సింహాచలం (48) సోమవారం సాయంత్రం పాము కాటుతో మరణించాడు. ఆయనకు తక్షణమే సవిరిగా వైద్యశాలకు తరలించగా మరింత వైద్య సేవ కోసం నరసన్నపేట ఏరియా ఆసుపత్రిని తరలించారు. అక్కడ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఆయన మృతితో నేతపేట గ్రామం దిగ్భ్రాంతి చెందింది. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె కలరు.

## ఎస్‌హెచ్‌జీలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

**ఇచ్ఛాపురం, నవంబరు 11(వార్త):** స్వయం సహాయక సంఘాలు ఆర్థిక స్వావలంబన సాధించాలని 17 వ వార్డు తెలుగుదేశం ఇన్ ఛార్జ్ జన్నేల సంతోష్ యాదవ్ అన్నారు. వినాయక మహిళా పరస్పర సహాయక సంఘం. వార్షిక మహాజన సభ కొత్త కార్యవర్గ సభ్యులు ఎంపిక జరిగింది. కార్యక్రమంలో టౌన్ మెప్మా మిషన్ మేనేజర్ భాస్కరరావు, సీవో డబ్బీరు సంతోష్ పట్నాయక్, టౌన్ అర్‌పి రవికుమారి, వార్డ్ ఆర్‌పీ రజనీ పాల్గొన్నారు.



### గోవిందపురంలో ముగిసిన..


# రెయ్యమ్మ తల్లి సంబరాలు



**సంతబొమ్మాళి, నవంబరు 11(వార్త):** గోవిందపురంలో జరిగిన రెయ్యమ్మ తల్లి సంబరాలు మంగళవారం ఘనంగా ముగిసాయి. ఆదివారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు కన్నుల పండువగా జరిగాయి. ఉత్సవాలు చివరి రోజు అత్యంత వైభవంగా ఘటాలు పండగ జరిగింది. గోవిందపురంలోని భక్తులు తో పాటు వేలాది మంది భక్తులు ఘటాలతో ఊరేగింపుగా వెళ్లి రెయ్యమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్నారు. ఏటా జరుగుతున్న ఈ సంబరాలకు ఉత్తరాంధ్ర, తెలంగాణ ఒడిస్సా, పశ్చిమ బెంగాల్ నుంచి తరలి వచ్చి రెయ్యమ్మ తల్లి కి ముర్రాట చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, మాధురి ఈ సంబరాలలో పాల్గొన్నారు

ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహక కమిటీ ప్రతినిధులు రెయ్యి రామిరెడ్డి, ప్రసాదరావుతో పలువురు సభ్యులు సేవలందించారు. ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం కమిటీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## కోటి సంతకాల సేకరణలో న్యాయవాదులు



**నరసన్నపేట, నవంబరు 11(వార్త):** నరసన్నపేట నియోజకవర్గ లీగల్ సెల్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మంగళవారం నరసన్నపేటలో నిర్వహించారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంతకాలు చేసిన పత్రాలను నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్యకు అందజేసిన నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గొలివి గణేష్, గొండు సత్యం పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాల తనిఖీ

**ఇచ్ఛాపురం, నవంబరు 11(వార్త):** ఎంఈఓ కె అప్పారావు స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలను పరిశీలించారు.తనిఖీ లో భాగంగా ఇంటర్ సెకండియర్ విద్యార్థులతో మోటివేషన్ అండ్ ఎగ్జామినేషన్ ప్రిపరేషన్ టిప్స్ గురించి వివరించారు. అలాగే పాఠశాలలో కిచెన్,మెనూ మరియు పరిసరాలని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ ఏ 1 పరీక్షలు తనిఖీ చేసారు.ప్రిన్సిపాల్ డాక్టర్ పొన్నాడ శిరీష కు సూచనలు చేశారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు

**నరసన్నపేట, నవంబరు 11(వార్త):** నరసన్నపేట మండలం మడపాం టోల్ గేట్ ప్లాజా వద్ద పలు వాహనాలను పోలీస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. సోమవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో రాకపోకలు కొనసాగిస్తున్న వాహనాలను ఆపి తనిఖీలు చేపట్టారు. సీఐ ఎం శ్రీనివాసరావు, ఎస్సై సీహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఎస్పీ అత్యవసరంగా ఆదేశాలు ఇవ్వడంతో ఈ తనిఖీలను చేపడుతున్నామని వివరించారు. నిషేధిత వస్తువులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.



## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**జలుమూరు, నవంబరు 11(వార్త):** మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు మంగళవారం చల్లవానిపేటలో ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు భారత ప్రభుత్వ తొలి విద్యా శాఖ మంత్రిగా పనిచేసి విద్యలో అనేక సంస్కరణ చేపట్టిన మహనీయుడని కాంగ్రెస్ పార్టీ నరసన్నపేట నియోజకవర్గ ఇంఛార్జ్ మామిడి సత్యనారాయణ అన్నారు. ఆయనతో పలువురు నేతలు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం సర్పంచ్‌ని నిలదీసిన మహిళలు



**సారవకోట, నవంబరు 11(వార్త):** సారవకోట సర్పంచి వీధి పక్కనున్న వీధిలో గత రెండు రోజులుగా తాగునీటి కొళాయిలు పనిచేయకపోవడంతో ఉదయం సర్పంచ్ని అక్కడ మహిళలు నిలదీశారు. రెండు రోజులుగా తాగునీరు లేకపోతే మీకు తెలియదా మీ పనుల కోసం తాగునీటి సరఫరా నిలిపి వేయడం ఎంతవరకు సమంజసమని మహిళలు ఆవేదన వ్యక్తపరిచారు. అధికారులు పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

## రైతులకు తప్పని సాగునీటి కష్టాలు



**నరసన్నపేట, నవంబరు 11(వార్త):** నరసన్నపేట మండలంలో వంశధార కాలువల ద్వారా సాగునీరు వస్తున్నప్పటికీ అవి రైతులకు అందక ఇబ్బందులకు గురి అవుతున్నారు. మండలంలోని కోమర్తి ఛానల్కు సంబంధించి బొడ్డవాని పేట వద్ద షట్టర్లు శిథిలం కావడంతో సాగునీరు అంతా క్రిందకు వెళ్ళిపోతుందని రైతులు మంగళవారం తెలిపారు. నీరు నిలుపుదల చేసేందుకు అష్టకష్టాలు పడుతున్నామంటున్నారు. ఇసుక మూటలు విరిగిన షట్టర్లు సరిచేసి సాగునీరు నిలుపుదల చేసేందుకు అవస్థలు పడుతున్నారు.

## కస్తూర్బా పాఠశాలకు మాజీ కెప్టెన్ ఔదార్యం



**ఇచ్ఛాపురం, నవంబరు 11(వార్త):** బెల్లు పడ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని లకు రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్ దక్కత సుమన్ రెడ్డి స్టేషనరీ వస్తువులు అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పొన్నాడ శిరీష కు వీటిని అందజేశారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సహాయం

**సంతబొమ్మాళి, నవంబరు 11(వార్త):** బడే కుప్పన్నపేటకు చెందిన %ఖూ% స్పందన ఫౌండేషన్ టెక్కలి కి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి కొత్తపల్లి పవన్ సాయితేజకు 52,000 ఆర్థికసాయం మంగళవారం అందించారు. ఒంగోలు రైజ్ లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన పవన్ సాయితేజ కాలేజీ కి ఫీజు చెల్లించలేక పోవడంతో తన విద్యా ధ్రువపత్రాలు తీసుకోలేక రెండు సార్లు ఉద్యోగం పొందే అవకాశం కోల్పోగా,మూడవసారి కూడా కోల్పోయే పరిస్థితి వచ్చింది. దీంతో కెపి స్పందన ఫౌండేషన్ కు సాయం కోరగా 52000వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు షణ్ముఖ రావు, నరసాపురం సర్పంచ్ దుక్క భూషణ్ రెడ్డి, దుంప చంద్రశేఖర్, %చీ% సింహాచలం, గోపి పాల్గొన్నారు.



# ధాన్యం..దైన్యం..!

**-కళ్లాలకు చేరిన వరిధాన్యం -మద్దతు ధర కోసం రైతన్నల ఎదురుచూపు**
**-కళ్లాల్లో జాగరణ చేస్తున్న అన్నదాతలు - పంటకు దక్కని గిట్టుబాటు ధర**
**- ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నల వేడుకోలు**



**ఎల్ఎన్‌పేట/హిరమండల(వార్త):**
అన్నదాత ఆరుగాలం కష్టపడి రెప్పలు ముక్కలు చేసుకుని ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టుకుని పంట పండిస్తే నేడు దళారులు దేగల్లా అన్నదాత నోటి కాడి కూడును దోచుకుంటున్నారు... ప్రభుత్వాలు ఎన్ని మారినా రైతులకు మద్దతు ధర ప్రకటకనకే తప్ప ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఎటువంటి గత్యంతరం లేక దళారులు అడిగిన ధరకే విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రెక్కలు ముక్కలు చేసుకుని పంటను పండిస్తే చేసికి వచ్చేసరికి రైతులు నష్టానికి అమ్ముకునే పరిస్థితి దాపురిస్తోందని పలువురు రైతులు వాపోతున్నారు. అన్నదాతకు ప్రభుత్వం అలంభనగా కొనుగోలు కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేయలేకపోతుంది అని అన్నదాత ఆవేదన చెందుతున్న క్రమం... గత 15 రోజులుగా వరి ధాన్యం పంట చేతికి వస్తోంది కాని ప్రభుత్వం నుంచి రైతాంగానికి ఎంటవంటి మద్దతు ధర కల్పించలేదని పలువురు రైతులు లబోదిబో మంటున్నారు. దళారులు తమ ఇష్టాను సారంగా ధాన్యం ధరలు నిర్ణయించి రైతుల నడ్డివిరిసే ప్రయత్నంచేస్తున్నారు.

ప్రభుత్వం మద్దతు ధరకు, దళారులు కొనుగోలు చేసే ధరలకు భారీ వ్యత్యాసం ఉంది. దీంతో రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించుకోలేక కళ్లల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు రైతులు వాపోతున్నారు. ప్రస్థుతం మార్కెట్లో వరి ధాన్యానికి మద్దతు ధర లేకపోవడంతో రైతులు కొనుగోలు కేంద్రాలు కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు కలుగజేసుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించాలని పలువురు రైతులు కోరుతున్నారు.





## కాశీబుగ్గ మృతుల కుటుంబాలకు యాదవ సంఘ పరామర్శ



**ఇచ్ఛాపురం, నవంబరు 11(వార్త):** కాశీబుగ్గ చిన్న తిరుపతి వెంకటేశ్వరస్వామి గుడి దుర్ఘటనలో మృతి చెందిన కుటుంబాలను యాదవ సామాజిక సంఘ పెద్దలు పరామర్శించారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన దొక్కరి. అమ్ములమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. ఓదార్చారు. అండగా ఉంటా మని, అధైర్యపడొద్దని సూచించారు. అనంతరం వజ్రపు కొత్తూరు మండలం దుక్కవానిపేట గ్రామానికి వెళ్లి.. మురిపింటి నీలమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబ స్థితిగతులు తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి సాయం అందిందీ.. లేనిదీ ఆరా తీశారు. ఆ తరువాత శివరాంపురం వెళ్లి.. చిన్ని యశోదమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. అక్కడి నుంచి పిట్టల సరియా గ్రామానికి వెళ్లి.. రాపాక విజయ కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. . ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ మహాసభజాతీయ నేతలు నర్తు నరేంద్ర యాదవ్ , కొర్రాయి. వాసు యాదవ్, సాలిన, లక్ష్మణమూర్తి యాదవ్, అఖిల భారతీయ యాదవ మహాసభ జిల్లా యువజన అధ్యక్షులు నర్తు. ప్రేమ్ కుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షులు రాపాక, చిన్నారావు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. షణ్ముఖరావు, మహిళా సంఘం అధ్యక్షురాలు బద్రి సీతమ్మ యాదవ్, పలాస్, గొర్రెలు, మేకల సంఘం చైర్మన్ కుజ్జ, తాతయ్య యాదవ్, డొక్కరి, సింహాచలం, కర్రి. ఢిల్లేశ్వరరావు, సబ్బి, జానకిరావు, కోనారి, వైకుంఠరావు, సర్పంచ్ పిన్నిటి భాస్కరరావు, లింగయ్య, రాపాక, భాస్కరావు, తలగాన శంకర్, పులారి, రాజు, నర్తు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేక పోస్టర్ ఆవిష్కరణ




**పలాస, నవంబరు 11(వార్త):** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పలాసలో జరుగనున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ,నిరసన కార్యక్రమంకు సంబంధించిన పోస్టరు మాజీ మంత్రి డా. సీదిరి అప్పలరాజు పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ప్రగతి భవన్, పలాసలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య హక్కులు అమ్ముడుపోకుండా, వైద్య విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వ వైద్య వ్యవస్థను రక్షించాలన్నదే ఈ నిరసన లక్ష్యం అని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ ఈనెల 12న ఉదయం 10 గంటలకు పలాస-కాశీబుగ్గలో జరగబోయే ర్యాలీ, నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై ప్రజా ఉద్యమానికి బలాన్నివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా విభాగ ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

**సారవకోట, నవంబరు 11(వార్త):** అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో ఏ కార్యకర్త నిర్లక్ష్యం చేయవద్దని సారవకోట ప్రాజెక్ట్ సిడిపిఓ సిహెచ్ వంశీ ప్రియ అన్నారు. మంగళవారం సారవకోట మండల పరిషత్ సమావేశ మందిరంలో జలుమూరు సారవకోట మండల కార్యకర్తలతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలు చేపట్టవలసిన పనులు కార్యకర్తలు విధులను వివరించారు. గ్రామస్థాయిలో మంచిగా పని చేస్తే ప్రాజెక్టుకు గుర్తింపు వస్తుందని ఆమె సూచించారు ఆమెతోపాటు పర్యవేక్షణ అధికారు సీతారత్నం సుజాత మనోహరి పద్మావతి పలువురు కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.





## పెయింటింగ్ పోటీల్లో..
## నారాయణ విద్యార్థుల హవా

**శ్రీకాకుళం, నవంబరు 11(వార్త):** మినిస్ట్రీ ఆఫ్ పవర్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నేషనల్ పెయింటింగ్ కాంపిటేషన్ ఆన్ పవర్ కన్జర్వేషన్ 2025 పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 110 మంది విద్యార్థులు పాల్గన్నారు. ఈ పోటీల్లో నారాయణ విద్యాసంస్థల నుంచి 19 మంది ఎంపికయ్యారని విద్యాసంస్థల డైరెక్టర్ పొంగూరు రమాదేవి తెలిపారు. నారాయణ అంటే ఐఐటి మెడికల్ సీట్లే లక్ష్యం కాదని.. డ్రాయింగ్, పెయింటింగ్, క్రీడలు అన్ని రంగాలలో తమ విద్యార్థులు దేశస్థాయిలో రాణిస్తున్నారన్నారు. ఈ పెయింటింగ్ కాంపిటీషన్లో శ్రీకాకుళం జిల్లాలోని నారాయణ టెక్నో బ్రాంచ్‌లో చదువుతున్న ఏడో తరగతి విద్యార్థిని రావాడ ప్రియాంక, 80 ఫీట్ రోడ్డులోని ఒలింపియాడ్ బ్రాంచ్ నుంచి ఐదో తరగతి విద్యార్థిని నిస్సి కీర్తన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయా బ్రాంచ్ ల ప్రిన్సిపాళ్లు బెహరా భాస్కర్, బీవీవీ సుబ్బారావులు తెలిపారు. విద్యార్థుల విజయానికి కారకులైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆర్ట్ మేడంలు ఎం.శ్రీలక్ష్మి, ప్రేమజ్యోతి, ఆర్అండ్‌డీ హెడ్‌లు మోహిని, రవికుమార్, ఏజీఎం శివరాం, బ్రాంచ్‌ల ఆర్ఐ రాంబాబు, కోఆర్డినేటర్లు శ్రీధర్, రమణమ్మ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఇంచార్జ్ కిరణ్, పాన్ ఇండియా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ హెడ్ నాగబాబుకు విద్యాసంస్థల డైరెక్టర్ పొంగూరు రమాదేవి అభినందనలు తెలిపారు.

## మొంథా తుఫాన్ బాధితులకు ఆపన్నహస్తం



**ఆమదాలవలస, నవంబరు 11(వార్త):** మొంథా తుఫాన్ బాధితులను ప్రభుత్వం ఆదుకుంటోందని రాష్ట్ర పియుసి చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలంలోని ఎస్.ఆర్.సి.పేట గ్రామ చేనేత కార్మిక కుటుంబాలకు ఉచిత నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్లప్పుడూ చేనేత కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చాలా సమర్ధవంతంగా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మండల అధ్యక్షులు నూకరాజు, గ్రామ సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్ పంపిణీ

**ఆమదాలవలస, నవంబరు 11(వార్త):** గోపీనగరంనకు చెందిన కలివరపు రామక్రిష్ణకు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్.. రామకృష్ణకు ఆర్థికసాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించడమే గాకుండా శస్త్ర చికిత్స నిమిత్తం రూ.15లక్షలు మంజూరు చేయించారు. శస్త్ర చికిత్స అనంతరం మరో పది లక్షలు అవసరమని గమనించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మరో 9,15,282 మంజూరు చేసేలా చర్యలు చేపట్టారు. ఆ చెక్కును రామకృష్ణకు ఎమ్మెల్యే సతీమణి ప్రమీలమ్మ చేతులు మీదుగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతు బాలకృష్ణ, సీతారాం, తాండ్ర హరి, అన్నెపు భాస్కరరావు, నారాయణ పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546